క్లుప్తంగా

ప్రత్యేక తరగతుల పరిశీలన


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ శ్యామ్యూల్ జాన్

మొగల్తూరు: పదో తరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి నిర్వహిస్తామని, పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓలు పుష్పరాజ్యం, శ్యామ్యూల్ జాన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కాళీపట్నం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతులు పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మండలంలోని పది ప్రభుత్వ పాఠశాలలకు సంబంధిం 620 మంది విద్యార్థులు, ఐదు ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి 150 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని శేరేపాలెం, మొగల్తూరు ఏ, బీ, ముత్యాలపల్లి, కేపీ పాలెం, జగన్నాథపురం ఉన్నత పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశామని వివరించారు.

పాలకొల్లులో ప్రత్యేక ప్రార్థనా కూటమి


ప్రత్యేక ప్రార్థనల్లో గూడూరి ఉమాబాల, గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: నీతిమంతులు దేవుని రాజ్యంలో హెచ్చింపబడతారని ప్రార్థనా శక్తి (ఉప్పలగుప్తం) పాస్టర్ చిక్కం ఇస్సాక్ అన్నారు. పాలకొల్లు అడబాల గార్డెన్స్‌లో ప్రతీ నెలా మొదటి శుక్రవారం నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా శక్తి కూటమిలో వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరి ఉమాబాల, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొని దేవుని ఆశీస్సులు పొందారు. పాస్టర్ ఇస్సాక్ ఉమాబాల, గోపిలు విజయం సాధించి ప్రజలకు నీతివంతమైన పాలన అందించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గూడూరి ఉమాబాల, గుడాల గోపిలు మాట్లాడుతూ సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో జనామోదం పొందారన్నారు. మరో సారి అవకాశం కల్పిస్తే ప్రజలకు మరింత సేవచేసి, సంక్షేమ ఫలాలు అందిస్తారన్నారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు అడబాల వెంకటరమణ, శీలం సూరిబాబు, శంకరాపు శ్రీనివాసు, ఏనుగుపల్లి చంద్రశేఖర్, మడికి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి కరపత్రిక ఆవిష్కరణ


శివరాత్రి మహోత్సవాల కరపత్రిక ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: చరిత్రాత్మక విశిష్టత ఉన్న ఆచంటలోని ఆచంటేశ్వరస్వామి మహాశివరాత్రి మహోత్సవాలు కరపత్రికను తూర్పుపాలెంలో శుక్రవారం మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆవిష్కరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని ట్రస్ట్ బోర్డు ట్రస్టీలకు సూచించారు. భక్తుల మనోభావాలకు తగ్గట్లుగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్టీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పెదపేటలో కమ్యూనిటీ భవన నిర్మాణం

సిద్ధాంతం పెదపేటలో కమ్యూనిటీ భవన నిర్మాణం సత్వరం ప్రారంభిస్తున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం సిద్ధాంతం పెదపేటకు చెందిన పెద్దలు, యువకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు.

ప్రభుత్వ కొలువును బాధ్యతతో స్వీకరించాలి


ఎంపీడీఓకు నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్లు

యలమంచిలి: ప్రభుత్వ కొలువును బాధ్యతతో స్వీకరించి పనిచేస్తే ప్రజల మన్ననలు పొందవచ్చునని ఎంపీడీఓ పి.శ్రీనివాసరావు అన్నారు. అడవిపాలెం, కొంతేరు, బాడవ, బూరుగుపల్లి గ్రామాలకు నలుగురు యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్స్ నియమితులయ్యారు. వారంతా శుక్రవారం ఎంపీడీఓ పి.శ్రీనివాసరావును కలిసి నియామకపు ఉత్తర్వులు అందజేసి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగం వచ్చిన రోజున ఎంత ఆనందంగా బాధ్యతలు స్వీకరిస్తామో? అదే ఆనందంతో ప్రతి రోజు పని చేసి ఉద్యోగానికి న్యాయం చేయాలని కోరారు. అడవిపాలెం యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్‌గా నిల్లా కోట సత్యశ్రీ, కొంతేరు యానిమల్ హజ్బెండరీ అసిస్టెంట్‌గా షేక్ షాబీర, బాడవకు జోజిమంగుల హేమలత, బూరుగుపల్లికి అట్లూరి జిజితలు బాధ్యతలు స్వీకరించారు.

రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యం

నరసాపురం: అభివృద్ధిలో రోడ్లు, డ్రెయిన్స్ నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. పట్టణంలోని వీవర్స్ కాలనీలో రూ 18.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును శుక్రవారం ముదునూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికులు ఈ రోడ్డు సమస్యను తన దృష్టికి తీసుకొచాచ్చారని చెప్పారు. వెంటనే నిధులు మంజూరు చేసి, రోడ్డు నిర్మాణం చేసినట్లు వివరించారు. గడిచిన ఐదేళ్లలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున చేపట్టామని పేర్కొన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అవసరమైన చోట రోడ్లు , డ్రెయిన్స్ నిర్మించామని చెప్పారు. మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు గోరు రమాదేవి, కావలి నాని, వంగా శ్రీకాంత్‌కన్నా, కేసరి గంగరాజు, జిల్లెళ్ల దిలీప్ పాల్గొన్నారు.


నరసాపురం: రూ 18.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


నరసాపురం రూరల్: బాధితులతో మాట్లాడుతున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

బాధితులను ఆదుకుంటాం

నరసాపురం రూరల్: అగ్ని ప్రమాద బాధితులను అన్నివిధాలా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం తూర్పుతాళ్లు గ్రామంలోని సైపువారి మెరకలో శుక్రవారం వేకువజామున ప్రమాదవశాత్తూ తాటాకుల ఇల్లు అగ్నికి ఆహుతి కావడంతో హుటాహుటిన ఆ ప్రాంతానికి వెళ్లిన ప్రసాదరాజు నిరాశ్రయులైన రెండు కుటుంబాలకు చెందిన బాధితులను ఆయన కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదానికి గురై నిరాశ్రయులైన గ్రామానికి చెందిన ఆకుల సత్యనారాయణ, కొండేటి లక్ష్మి కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసరాలను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, మైలాబత్తుల శ్రీను, చామకూరి నాగేశ్వరరావు, అడ్డాల నరసింహరావు, పులపర్తి సూర్యనారాయణ, తంగెళ్ల వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యలో విప్లవాత్మక మార్పులు


కొవ్వూరి వేణుమాధవ రెడ్డి

పెనుగొండ: ప్రభుత్వ విద్యా రంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరక్టరు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 70 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో విద్య సంస్కరణలుతో మార్పు తీసుకు వచ్చిన తొలి ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని వివరించారు. 57 నెలల్లో విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. జగనన్న అమ్మ ఒడి తో రూ.26,067 కోట్లు, విద్యా కానుకతో రూ.3,366 కోట్లు, గోరు ముద్దకు రూ. 4,417 కోట్లు , నాడు–నేడుతో రూ.11,669 కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధికి బాటలు వేశారని వివరించారు. పేదలకు నాణ్యమైన విద్యనందించాలన్న లక్ష్యంతో సీఎం జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ జగన్‌కు అండగా నిలవాలని కోరారు.

ప్రశ్నించే పార్టీని ప్రశ్నించకూడదా?


తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: నాడు జనసేన అంటేనే ప్రశ్నించడానికి పుట్టిన పార్టీ అని చెప్పిన పవన్ కల్యాణ్ నేడు ప్రశ్నించే వారు నాకు అవసరం లేదని అనడం చూస్తుంటే మాట మీద నిలకడలేని వ్యక్తిగా అతని తీరు ఉందని దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు యడ్ల తాతాజీ విమర్శించారు. శుక్రవారం తాతాజీ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ, జనసేన కూటమి సభలో కనీసం పవన్ కల్యాణ్ సింగిల్‌గా పెట్టిన సమావేశానికి వచ్చిన జనం కూడా రాలేదని అన్నారు. జనసేన–టీడీపీతో కలవడం ఇష్టంలేని వ్యక్తులు కొందరైతే కలిసినా మరీ 24 సీట్లకే దిగజారిపోవడంతో జనసైనికులు జీర్ణించుకోలేకనే సభకు వెళ్లకపోవడానికి కారణంగా కనిపిస్తుందన్నారు. సభలో స్థానిక నిమ్మల రామానాయుడు రైతుల గురించి ఎంతో ప్రేమ ఒలగబోస్తున్నట్లు మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సమావేశంలో కావలి శ్రీనువాసు, గంటా నరేష్, చెన్ను విజయ్, కొరగింజల శ్రీను, రేలంగి శ్రీను, గంగాపవన్, ఉనికెల శ్రీను పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడమే లక్ష్యం


నెలమూరు గ్రామంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: జగనన్న ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చి విద్య, వైద్యసేవలను పేదలకు అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం పొలమూరు, నెలమూరు గ్రామాల్లో వివిధ అభివృద్ధికార్యక్రమాలను ప్రారంభించారు. పొలమూరు గ్రామంలో రూ. 35 లక్షలతో నిర్మించిన సచివాలయం–1 భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మాముడూరు–పొలమూరు రోడ్డులో లక్ష్మణకాలనీవద్ద రూ. 20 లక్షలు గడపగడపకు నిధులతో నిర్మించిన సీసీ డ్రెయిన్ ప్రారంభించారు. అనంతరం నెలమూరు గ్రామంలో రూ. 20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ వెల్‌నెస్ భవనాన్ని ప్రారంభించి ఎస్సీ కాలనీలో రూ. 10 లక్షలు జెడ్పీ నిధులతో నిర్మించే సిమెంట్‌రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కాకర రాజేశ్వరరావు, కుచ్చర్లపాటి మంగతాయారు వెంకటపతిరాజు, ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, పెచ్చెట్టి నరసింహమూర్తి, మాచిరెడ్డి నాగదుర్గ, నాగరాజు లక్ష్మీ వెంకటరామరాజు పాల్గొన్నారు.

సచివాలయ భవన నిర్మాణానికి స్థలదానం

పొలమూరు గ్రామంలో సచివాలయ–1 భవనాన్ని ప్రారంభించిన అనంతరం కొందరు గ్రామస్తులు సచివాలయ –2 భవనాన్ని కూడా స్థానిక దళితవాడ సమీపంలో లక్ష్మణ కాలనీలో నిర్మించాలని అదే విధంగా లక్ష్మణ కాలనీ వెంబడి ఉన్న మాముడూరు–పొలమూరు ఆర్‌అండ్‌బీ రోడ్డును సీసీ రోడ్డుగా నిర్మించాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో స్పందించిన ఆయన సీసీ రోడ్డుకు ప్రతిపాదనలు పంపించామని, త్వరలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అయితే లక్ష్మణకాలనీలో సచివాలయ భవనం నిర్మించడానికి స్థల సమస్య ఉందని, అధికారులు చెప్పడంతో అక్కడే ఉన్న వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు చోడిశెట్టి ప్రసాద్ ముందుకు వచ్చి లక్ష్మణకాలనీ వెనుకే తనకు కొంత భూమి ఉందని, అందులో సచివాలయ భవనానికి అవసరమైన స్థలాన్ని విరాళంగా అందజేస్తానని ప్రకటించారు. దీంతో సచివాలయ భవన నిర్మాణం కూడా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా స్థల దానానికి ముందుకు వచ్చిన ప్రసాద్‌ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

పల్స్ పోలియోపై సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ దినేష్

మొగల్తూరు: పల్స్ పోలియో విజయవంతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ ఒ.దినేష్ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఏఎన్‌ఎం, ఆశ వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం మండలంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపుఉన్న పిల్లలు సుమారు 4685 మంది ఉన్నారన్నారు. వీరికి పోలియో చుక్కలు వేసేందుకు 53 బూత్‌లు, 1 మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇవే కాకుండా ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చే వారికోసం ప్రత్యేకంగా ఒక ట్రాన్సిట్ టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటలు వరుకు పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. 3న పోలియో చుక్కలు వేయని పిల్లలకు 4, 5 తేదీల్లో వారిళ్లకు వెళ్లి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు.

పోడూరులో..

పోడూరు: మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జి.మజీత్యాగి తెలిపారు. పీహెచ్‌సీ పరిధిలో పల్స్‌పోలియో 35సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

నేడు వార్డు ఇన్‌చార్జ్‌ల సమావేశం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఉదయం 10.30గంటలకు పట్టణంలోని 31 వార్డు ఇన్‌చార్జ్‌లు, కోర్ కమిటీ సభ్యుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు

వేగంగా కాటన్‌పార్క్ అభివృద్ధి పనులు


కాటన్‌పార్కులో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

నరసాపురం: పట్టణంలో మున్సిపల్ కాటన్‌పార్కును అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. కాటన్‌పర్కులో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేస్తున్న అభివృద్ధి పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావుతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రసాదరాజు ఆదేశాలతో కాటన్‌పార్కును మరింత సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మూతపడ్డ కాటన్‌పార్కును అభివృద్ధి చేసి తెరిచామన్నారు. ఇప్పటికే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వివరించారు. పార్కును మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చుచేసి అదనపు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

రోగులు లేని సమాజమే ప్రభుత్వ ధ్యేయం


చించినాడలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

యలమంచిలి: రోగులులేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయమని చించినాడ సర్పంచ్ దంగేటి రాజమణి అన్నారు. చించినాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఉండే వారికి సైతం ఏ చిన్న రోగం వచ్చిన కార్పొరేట్ వైద్యం అందించాలనే ఆశయంతో జగనన్న ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. శిబిరంలో డాక్టర్ వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ కల్యాణ్, డాక్టర్ సతీష్‌లు 332 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరాజు ఉప సర్పంచ్ రుద్రరాజు చిన్న, ఎంపీటీసీ నల్లి సంధ్యారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు ముదునూరి రంగరాజు, విప్పర్తి సాయిబాబా, దబ్బా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు


పరీక్ష రాసి వస్తున్న ఇంటర్ విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం పట్టణంలో ఏఎస్ఎన్ఎం జూనియర్ కళాశాల, కోకోనట్ జూనియర్ ఉమెన్స్ కళాశాల, గౌతమి, ఆదిత్య, చైతన్య, సవిత కళాశాలల్లో పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకుని తమ హల్‌టికెట్ ద్వారా తమ పేర్లను, నంబర్లను పరిశీలించుకున్నారు. విద్యార్థులు గౌతమి కళాశాలలో 379 మంది విద్యార్థులకు 376, సవితా కళాశాలలో 270 మందికి 267, శ్రీ చైతన్య కళాశాలలో 562 మందికి 554, ఆదిత్య కళాశాలలో 531 మందికి 515, ఏఎస్ఎన్ఎం జూనియర్ కళాశాలలో 299 మందికి 289, కోకోనట్ మహిళా జూనియర్ కళాశాలలో 297 మందికి 292 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 2338 మంది విద్యార్థులకు గాను 2293 మంది హాజరవ్వగా 45 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేశారు. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

పెనుగొండలో..

పెనుగొండ: ఇంటర్మీడియట్ పరీక్షల్లో శుక్రవారం ప్రథమ సంవత్సర తెలుగు, సంస్కృతం, ఒకేషనల్ జనరల్ ఫౌండేషన్ పరీక్షలకు 34 మంది గైర్హజరయ్యారని పెనుగొండ ఎస్వీకేపీ అండ్ పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షా కేంద్ర సూపరింటెండెంట్ కొల్లి వెంకట రామ సూర్యనారాయణ తెలిపారు. జనరల్ కోర్సు పరీక్షలకు 263 మందికి గానూ 13 మంది, ఒకేషనల్ జనరల్ ఫౌండేషన్ పరీక్షకు 343 మందికి గాను 21 మంది గైర్హజరయ్యారని తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యత ముఖ్యం


వడలిలో కళాజాత నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: ప్రతి ఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత ఎంతో ముఖ్యమైనదని వడలి ఎస్‌బీఐ మేనేజర్ పూర్ణిమ అన్నారు. శుక్రవారం తాడేపల్లిగూడెం రీజనల్ మేనేజరు ఆదేశాలతో వడలిలో రామహేంద్రవరం విభూతి బ్రదర్స్ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకం, ప్రధాన మంత్రి సురక్ష యోజన పథకం, అటల్ పింఛన్ యోజన, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, పీఎం విశ్వకర్మ, కేసీపీ రుణాలు రెన్యువల్, గోల్డ్‌లోను, సీఎస్పీ సేవలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ, డ్వాక్రా సంఘ మహిళలు పాల్గొన్నారు.

వలంటీర్లపై చంద్రబాబు దుష్ప్రచారం


ఆచంటలో వలంటీర్లను సత్కరిస్తున్న సర్పంచ్ సరోజినీ

పెనుగొండ: పారదర్శకంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమాన్ని లబ్ధిదారులకు చేరవేస్తున్న వలంటీర్లపై చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు దుష్ప్రచారం చేయడం దారుణమని ఆచంట సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆచంటలో వలంటీర్లను సేవా మిత్ర, సేవా వజ్ర పురస్కారాలతో సత్కరించారు. జన్మభూమి కమిటీల దోపిడిని నిరోధించడానికి వలంటీరు వ్యవస్థను సీఎం జగన్ తీసుకు వచ్చారన్నారు. టీడీపీ మళ్లీ అధికారంలోకి వస్తే జన్మభూమి కమిటీలదే ఇష్టారాజ్యంగా మారుతుందన్నారు. పేదలకు అండగా నిలుస్తున్న వలంటీర్లు ప్రజా సంక్షేమం కోసం మరింత సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పెచ్చెట్టి సత్యనారాయణ, కుక్కల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఈ క్రాప్ జాబితా

పోడూరు: 2023–24 దాళ్వా సీజన్‌కు సంబంధించిన ఈ పంట జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 5 వరకూ అందుబాటులో ఉంటుందని మండల వ్యవసాయాధికారి జి.సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ పేరు, పంటరకం, విస్తీర్ణం, సాగుపద్ధతి తదితర వివరాలను సరిచూసుకోవాలనీ, ఏమైనా అభ్యంతరాలుంటే రైతుభరోసా కేంద్రంలో దరఖాస్తు చేయాలని సూచించారు.

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పాలకొల్లు వారు నాకిచ్చిన సలహాయిచ్చిన ప్రకారం తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ మహంతి రమణ S/o అప్పలనాయుడు మరియు మహంతి సంధ్య కుమారి W/o రమణ మార్టుగేజ్ చేయుటకు అంగీకరించారు. సదరు ఆస్తి పై ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం. 1259/2021, 5693/2020 డోర్ నెం.6-2-27 ఆర్.యస్.నెం. 38/1బి. టి.ఎస్.నెం.310 పాలకొల్లు పట్టణానికి చెందిన మరియు దిగమర్రు గ్రామానికి చెందిన అమ్ములు 133Sq Yards మరియు 258Sq Yards స్థలములకు. ఐటం. నెం.1 హద్దులు: తూర్పు: [illegible] స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: వి. [illegible] స్థలం. ఐటం.2 : తూర్పు: [illegible] సత్యనారాయణ [illegible], పడమర: [illegible] స్థలము, ఉత్తరం: [illegible] స్థలము, దక్షిణం: మున్సిపల్ రోడ్డు.

పి.డి.యస్.వి.బాలాజీ B.Com., B.L., అడ్వకేటు, పాలకొల్లు. సెల్ నెం.94904 33732

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank
ప్రాంతీయ కార్యాలయం, భీమవరం

ఖాతాదారులకు ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సత్తరామేశ్వరం బ్రాంచ్, సత్తరామేశ్వరం (మునుపటి కార్పొరేషన్ బ్యాంక్, డి.నెం.3-195, సత్తరామేశ్వరం, కె.ఎస్.రోడ్, పశ్చిమ గోదావరి జిల్లా-534124) వారి ఖాతాదారులకు కోరునది ఏమనగా, **మునుపటి కార్పొరేషన్ బ్యాంక్, సత్తరామేశ్వరం బ్రాంచ్, సత్తరామేశ్వరం ను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెనుమంట్ర బ్రాంచ్** (డి.నెం.1-128, మెయిన్ రోడ్, పెనుమంట్ర గ్రామం, పెనుమంట్ర మండలం, పశ్చిమ గోదావరి-534124)తో విలీనం చేయబడిన కారణంగా **తేది.21.03.2024 నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెనుమంట్ర బ్రాంచ్** (డి.నెం.1-128, మెయిన్ రోడ్, పెనుమంట్ర గ్రామం, పెనుమంట్ర మండలం, పశ్చిమ గోదావరి-534124) నుండి తమ లావాదేవీలను కొనసాగించవలెను. దయచేసి ఖాతాదారులు సహకరించగలరని ఆశిస్తున్నాము. సం/- బ్రాంచ్ మేనేజర్

జగనన్న పాలనలో అర్హులందరికీ పింఛన్లు


పోడూరు:జిన్నూరులో లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందిస్తున్న సొసైటీ చైర్మన్ జక్కంశెట్టి అప్పాజీ


యలమంచిలి: కాంబొట్లపాలెంలో పింఛన్లు అందజేస్తున్న వలంటీర్, వైఎస్సార్ సీపీ నాయకులు

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అర్హులైన వారందరికీ పింఛన్లు అందుతున్నాయని జిన్నూరు సొసైటీ చైర్మన్ జక్కంశెట్టి అప్పాజీ అన్నారు. జిన్నూరు శివారు భూపయ్యచెరువు గ్రామంలో శుక్రవారం ఆయన చేతులమీదుగా పలువురు లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు, అవ్వతాతలు, యువత, మహిళలతో పాటు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వలంటీర్ల రామకుమారి, ఇళ్ల దుర్గ, పితాని శ్రీను, కడలి శ్రీనివాస్, పితాని రామదాసు పాల్గొన్నారు.

74 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

మొగల్తూరు: మండలంలో సామాజిక పింఛన్ల పంపిణీ 74.46 శాతం పూర్తియ్యిందని ఎంపీడీఓ వి.బాబ్జిరాజు శుక్రవారం విలేకరులకు తెలిపారు. మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి 10,875 ఫించన్‌లకు గానూ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది శుక్రవారం సాయంత్రం వరుకు సుమారు 8090 మంది లబ్ధిదారులకు పింఛన్లు అందించారన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: మళ్లీ మాకు జగన్ ప్రభుత్వమే కావాలని పింఛన్ పొందుతున్న లబ్ధిదారులంతా ముక్త కంఠంతో చెప్పారు. తెల్లవారుజామునే వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహమిత్రలతో కలిసి వలంటీర్లు శుక్రవారం పింఛన్ లబ్ధిదారుల వద్దకు వెళ్లి మార్చి నెల పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు పింఛన్ డబ్బులు, రేషన్ సరుకులు మళ్లీ మీ ఇంటికే రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నరసాపురం డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)
Office mail : tpgadvt@gmail.com